

కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## అభివృద్ధికి ఆకర్షితులవుతున్న యువత

- బీఆర్ఎస్‌కు అండగా పార్టీలో చేరుతున్న యువశక్తి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, అక్టోబర్ 8: తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై యువత బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్‌చెరులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని ఇసుకబావి, వందనపురి కాలనీలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ఏనుగు శ్రీనివాస్‌రెడ్డి, ఏనుగు నందివర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిలో తెలంగాణను సీఎం కేసీఆర్ దేశంలోనే నంబర్‌వన్‌గా ఉంచడంతో యువత బీఆర్ఎస్ వైపు ఆసక్తి చూపిస్తున్నారన్నారు. దేశంలోనే యువతకు ఎక్కువగా ఉపాధి కల్పిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పెద్ద పరిశ్రమలు, వ్యాపార సంస్థలు వస్తుండడంతో యువతరానికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, అంకిత్‌కుమార్, నిఖిల్‌యాదవ్, సన్నీ, బాలు, వంశీ, సాయికిరణ్, సిద్ధు, కమల్, కార్తిక్ అవినాష్ పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధి దేశానికే ఆదర్శం

**- టీఎస్ హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్**



అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తున్న హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్

సంగారెడ్డి, అక్టోబరు 8: అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శమని, సీఎం కేసీఆర్ కృషితో కాలనీల్లో సకల సౌకర్యాలు కల్పించి అందంగా తీర్చిదిద్దామని టీఎస్ హెచ్‌డీసీ చైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 32వ వార్డులో రూ.60 లక్షలతో పలు అభివృద్ధి పనులకు భూమిపూజ, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో కాలనీలోని సమస్యలు పరిష్కరించే నాథుడు కరువయ్యాడని, నేడు కౌన్సిలర్ రామప్ప తన దృష్టికి తీసుకురావడంతో నిధులు మంజూరు చేశామన్నారు. అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీజీ వో జిల్లా అధ్యక్షుడు వైద్యనాథ్, విజయేందర్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, లాడే మల్లేశం, మందుల వరలక్ష్మి, బస్వారెడ్డి, వాసుదేవ రెడ్డి, బక్కప్ప, నవీన్ పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లోకి వలసలు

**- అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్**



పార్టీలో చేరిన వారికి కండువా కప్పి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే

వట్‌పల్లి, అక్టోబర్ 8: సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. మండలంలోని పోతులబోగుడ గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం రాత్రి మునిపల్లి మండలంలోని మల్లికార్జునపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ వార్డు మెంబర్లు, నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి స్వాగతించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శశికుమార్, యూత్ ప్రెసిడెంట్ ఆనంద్ రావు, పార్టీ మండల నాయకులు నగేశ్, కుమార్, లక్ష్మణ్, మురళి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

★ Wanted Civil Engineer (Narayankhed Project) Mechanical Engineer (Sadsivpet, Factory) Mobile: 9346349908. Mail: expeeengineeringhr@gmail.com
NT-318387

# సీఎం కేసీఆర్‌తోనే సమగ్రాభివృద్ధి



కల్హేర్: కృష్ణాపూర్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరుతున్న నాగల్‌గిద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు

- కాంగ్రెస్‌వి ఊసరవెల్లి మాటలే
- 60 ఏండ్లలో చేసిందేమిటీ?
- ఆరేండ్లలో అభివృద్ధి, సంక్షేమం చేసింది బీఆర్ఎస్సే
- నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి

కల్హేర్, అక్టోబర్ 8: ఎన్నికల ముందు కాంగ్రెస్ ఊసరవెల్లిలా కల్లబొల్లి మాటలు చెబుతూ గద్దెనెక్కాలని చూస్తున్నదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన నాయకులు కావాలా.. ప్రజల చెంతనే ఉంటూ సంక్షేమంతోపాటు అభివృద్ధి చేస్తున్న సేవకులు కావాలో ఆలోచించుకోవాలని ప్రజలను కోరారు. ఆదివారం మండలంలోని జమ్లా తండా, ఖానాపూర్ కే, కృష్ణాపూర్, ఇందిరానగర్, కల్హేర్ తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. అనంతరం బతుకమ్మ చీరలు, స్పోర్ట్స్ కిట్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ ఆశీస్సులతో, మంత్రి హరీశ్‌రావు సహాయ సహకారాలతో కోట్లాది నిధులు వెచ్చించి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందరికీ అందించామన్నారు. ప్రజల గోసను గాలికి వదిలేసి, కాంగ్రెస్ నాయకులు విలాసవంతమైన జీవితం గడిపారని, ఈ ప్రాంతానికి చేసిందేమీ లేదని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారన్నారు. గతంలో ఢిల్లీ నుంచి గల్లీ వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వారెందుకు అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేయలేదని ప్రశ్నించారు. నల్లవాగు ప్రాజెక్టు కింద రెండు పంటలు పండించుకునేలా కాల్వల మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేయించానన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రాంసింగ్, జడ్పీటీసీ నర్సింహారెడ్డి, ఎంపీపీ గుర్రపు సుశీల, సర్పంచ్‌లు కిష్టారెడ్డి, కవిత, జడ్పీ, మండల కో ఆప్షన్ సభ్యులు అలీ, ఘని, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

**నాగల్‌గిద్దలో బీఆర్ఎస్‌లో చేరికల జోరు**

నాగల్‌గిద్ద, అక్టోబర్ 8: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మోర్గి గ్రామానికి చెందిన కాంగ్రెస్ మాజీ సర్పంచ్ జనే శిరోమణి, బజార్ శిరోమణి, కట్ట శర్ణప్ప, శాంతప్ప, రాజు, హల్గె హగస్తిన్, నల్ల శిరోమణితో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు, ఖేడ్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో భారీగా చేరారు. ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యమన్నారు. నూతనంగా ఏర్పాటైన నాగల్‌గిద్ద మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత మాటలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పని చేసే ప్రభుత్వాన్ని ప్రజలు దీవించాలన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నందు పాటిల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మేత్రి పండరి, వైస్ ఎంపీపీ పండరి యాదవ్, నాయకులు శాంతప్ప, అశోక్‌రావు పాటిల్, బాలాజి, సురేశ్ చిస్తి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు

# సొసైటీల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి



చేగుంట మండలం బీ కొండపూర్ యువ గర్జనలో మాట్లాడుతున్న మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి



బీ కొండాపూర్‌లో నిర్వహించిన యువ గర్జనలో పాల్గొన్న ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు

- అన్ని రంగాల్లో దూసుకుపోతున్న తెలంగాణ
- ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి
- పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎంపీ
- చేగుంట నుంచి బీ కొండాపూర్ వరకు బైక్ ర్యాలీ



దివ్యాంగులకు స్కూటీలు అందజేస్తున్న ఎంపీ

చేగుంట, అక్టోబర్ 8: సొసైటీల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నదని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్‌లో ఎంపీ నిధులతో నిర్మించిన సొసైటీ మొదటి అంతస్తు భవనాన్ని సొసైటీ చైర్మన్ వంటరి కొండల్‌రెడ్డి, కార్యవర్గం సభ్యులు, స్థానిక సర్పంచ్ దొరగొల్ల రాములు, ఎంపీటీసీ బెదరబోయిన భాగ్యమ్మతో కలిసి ప్రారంభించారు. మక్కరాజిపేటలో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలోని దివ్యాంగులకు స్కూటీలు అందజేశారు. మండలంలోని బీ కొండపూర్‌లో నిర్వహించిన యువ గర్జన సందర్భంగా చేగుంట నుంచి బీ కొండపూర్ సింగరాయుడిగుట్ట లక్ష్మీ నర్సింహ స్వామి దేవాలయం వరకు (14 కిలోమీటర్లు) నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం లక్ష్మీనర్సింహ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. 60 ఏండ్లలో ప్రజలు పడ్డ గోసను అధికారంలోకి వచ్చిన 9 ఏండ్లలో సీఎం కేసీఆర్ తీర్చారన్నారు. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, రైతులకోసం రైతు బంధు, రైతుబీమా, సబ్సిడీ ఎరువులు, విత్తనాలతో పాటు పంటకు మద్దతు ధర కల్పిస్తున్నారన్నారు. సహకార సంఘాలు, ఐకేపీలతో ప్రభుత్వమే కొంటున్నదన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని రానున్న ఎన్నికలలో ప్రజలోకి తీసుకెళ్లి,గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని యువతకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రజనక్ ప్రవీణ్‌కుమార్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, సర్పంచ్‌లు బాల్‌నర్సు, కుమ్మరి శ్రీనివాస్, దొరగొల్ల రాములు, ఎంపీటీసీలు బండి కవిత విశ్వేశ్వర్, నవీన్, బెదరబోయిన భాగ్యమ్మ, ఉప సర్పంచ్ తోట రమేశ్, దుబ్బాక యూత్ అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, యూత్ సభ్యులు సాబేర్, మహ్మద్ ఆలీ, డిష్ రాజు, క్రాంతి, చేగుంట డీసీసీబీ మేనేజర్ శశికాంత్‌రెడ్డి, డైరెక్టర్లు రాంరెడ్డి, రఘువీర్‌రావు, గణేశ్, సీఈవోలు శ్రీనివాస్, సంతోష్‌కుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.